హత్య కుట్ర భగ్నం

ఐదుమందిని అరెస్టు చేసిన నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు

సిటీబ్యూరో, జూన్ 1 (నమస్తే తెలంగాణ): పాత కక్షలతో ప్రత్యర్థిని హత్య చేసేందుకు పన్నిన కుట్రను టాస్క్‌ఫోర్స్ పోలీసులు భగ్నం చేసి, ఐదుమంది రౌడీషీటర్లను అరెస్టు చేశారు. బషీర్‌బాగ్‌లోని సీసీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మీ పెరుమాల్ కేసు వివరాలను వెల్లడించారు. కిస్మత్‌పూర్ ప్రాంతానికి చెందిన షేక్ ఇర్ఫాన్ అహ్మద్ అలియాస్ షూటర్ ఇర్ఫాన్(27) రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్‌లో పేరుమోసిన రౌడీషీటర్. ఈ క్రమంలో పాత కక్షల కారణంగా లంగర్ హౌజ్ పీఎస్‌కు చెందిన రౌడీషీటర్ షేక్ ఇస్మైల్ అలియాస్ షేక్ ఇస్మైల్ ఆదిల్‌ను మట్టుబెట్టాలని నిర్ణయించుకున్నాడు. అందుకోసం మహారాష్ట్ర నాందెడ్ నుంచి రూ.20వేలకు 5రౌండ్ల దేశీయ పిస్టోల్‌ను కొనుగోలు చేశాడు. ఆదిల్‌ను హత్య చేసేందుకు సహకరించాలని స్నేహితులైన ఎండి.ఆరిఫ్(27), బాలాపూర్ మహ్మద్ నగర్‌కు చెందిన రౌడీషీటర్ మహ్మద్ అక్బర్ పాషా అలియాస్ తాబెర్ అలియాస్ అబ్బు(28), డబీర్‌పురా ప్రాంతానికి చెందిన రౌడీషీటర్ సయ్యద్ అబ్దుల్ రహీమ్ క్విజర్ యాకూబి అలియాస్ ఖజీర్(23)లను సంప్రదించి తన పథకాన్ని వివరించాడు. దీనికి స్నేహితులు అంగీకరించారు. కుట్రను గమనించిన సౌత్ ఈస్ట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు షాహినాయిత్‌గంజ్ ప్రాంతంలో నిందితులను పట్టుకుని హత్య కుట్రను భగ్నం చేశారు. నిందితులను విచారించగా నార్సింగి పీఎస్ పరిధిలో జరిగిన దోపిడీకి పాల్పడింది షేక్ ఇర్ఫాన్ అహ్మద్, మహ్మద్ ఆరిఫ్‌లని తేలింది. ఈ క్రమంలో లంగర్‌హౌజ్ బాగ్దాద్ కాలనీకి చెందిన షేక్ ఇస్మైల్ అలియాస్ షెక్ ఇస్మైల్ ఆదిల్ అలియాస్ ఆదిల్(27)ను సైతం పోలీసులు అరెస్టు చేశారు. ఇతడి హత్యకు కుట్రపన్నిన షేక్ ఇర్ఫా న్ అహ్మద్, ఆరిఫ్, అక్బర్‌పాషా, సయిద్ అబ్దుల్ రహీమ్ క్విజర్‌లను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. నిందితుల నుంచి దేశీయ పిస్టోల్‌తో పాటు మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

వృద్ధురాలి చైన్ స్నాచింగ్

మన్సూరాబాద్, జూన్ 1: బైకుపై వచ్చిన ఇద్దరు దుండగులు వృద్ధురాలి మెడలోని 5 తులాల బంగారు గొలుసును అపహరించుకుపోయారు. ఈ ఘటన నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ పరశురాం కథనం ప్రకారం.. రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, మర్రిపల్లి గ్రామానికి చెందిన గడ్డం కౌసల్య (86) శనివారం ఉదయం ఇంటి ముందు ఉన్న మారేడు చెట్టు వద్ద పూజలు నిర్వహిస్తున్నది. అదే సమయంలో నంబర్ ప్లేట్ లేని బైకుపై ముఖానికి మాస్కులు ధరించి వచ్చిన ఇద్దరు వ్యక్తులు కౌసల్య వద్దకు వచ్చారు. కాలనీలో ఎక్కడైనా అద్దెకు ఇండ్లు దొరుకుతాయా అని అడిగారు. ఆమె సమాధానం చెప్పే లోపు బైకుపై వెనుక కూర్చున్న ఓ దుండగుడు వృద్ధురాలి మెడలోని 5 తులాల బంగారు పుస్తెలతాడును లాక్కొని అక్కడి నుంచి పరారయ్యారు. వృద్ధురాలు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాలను పోలీసులు పరిశీలించారు.

ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగాలిప్పిస్తానని మోసం

పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఘటన

కేతావత్ సంతోష్

కుత్బుల్లాపూర్, జూన్ 1: ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అకాడమీలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగులను నిండా ముంచాడు. కోట్లలో వసూలు చేసి పరారైన ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం... నిజామాబాద్ జిల్లా పిట్టం మండలానికి చెందిన కేతావత్ సంతోష్, సుగుణ దంపతులు. బతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చి కొంపల్లి మున్సిపాలిటీ జయభేరి పార్క్ బాలాజీ అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్ నంబర్ 204లో మూడేండ్లుగా నివాసం ఉంటున్నారు. ముందుగా పేట్ బషీరాబాద్‌లో చికెన్ సెంటర్ నడిపిస్తూ.. బల్కంపేట్‌కు చెందిన ప్రవీణ్‌ను ఆశ్రయించి లోన్ ద్వారా అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ తీసుకున్నాడు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో అకౌంటెంట్‌గా పని చేస్తున్నానని అందరితో పరిచయం పెంచుకున్నాడు. నిరుద్యోగులను టార్గెట్ చేసి ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించాడు. స్వీపర్ ఉద్యోగం నుంచి ఆఫీసర్ ఉద్యోగం వరకు ఏదైనా సరే తాను చెబితే అయిపోతుందని చెప్పుకొచ్చాడు. ముందుగా ప్రవీణ్ బంధువు నవీన్‌గౌడ్‌ను నమ్మించి ఫేక్ హాల్ టికెట్‌తో ఎయిర్ ఫోర్స్ అకాడమీ సమీపంలో తన కారులో పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణత పొందినట్లుగా సర్టిఫికెట్‌ను జారీ చేస్తాడు. ఇలా పరీక్ష రాసిన నిరుద్యోగుల వద్ద నుంచి సుమారు 6 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు వసూలు చేసి దాదాపు 54 మంది బాధితులను మోసం చేశాడు. అయితే నిజామాబాద్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, మేడ్చల్, సిద్దిపేట జిల్లాల పరిధిలోని నిరుద్యోగులను మోసం చేసి సుమారు రూ.6 కోట్ల వరకు వసూలు చేశాడు. ఈ క్రమంలో ఫేక్ కాల్ లెటర్లు పట్టుకొని బేగంపేటలోని ఎయిర్‌ఫోర్స్ అకాడమీకి చేరుకొని సంబంధిత అధికారులను కలిసి తమ ఉద్యోగాలు ఎక్కడ చేయాలని అడగడంతో.. సంతోష్ విషయం బయటపడింది. మోసపోయామని గ్రహించిన నిరుద్యోగులు కొంపల్లిలోని సంతోష్ నివాసానికి వెళ్లి చూడగా అప్పటికే ఇంటికి తాళం వేసి పరారయ్యారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు రంగంలోకి దిగి తమదైన శైలిలో దర్యాప్తు చేస్తున్నారు.

మాకు న్యాయం చేయండి

బిల్డర్ ఇబ్బందులకు గురి చేస్తున్నాడు

ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు

మాదాపూర్, జూన్ 1: సకల సౌకర్యాలతో రెసిడెన్షియల్ ఫ్లాట్స్‌ను అతి తక్కువ ధరకే అందిస్తామని నమ్మించి ఫ్లాట్ ఓనర్స్‌ను ఇబ్బందులకు గురి చేసిన ఘటన మియాపూర్‌లో చోటుచేసుకుంది. మియాపూర్ ఆల్విన్ చౌరస్తాలోని కేఎస్ఆర్ టుగెదర్ మెంట్స్ అపార్ట్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు ఫ్లాట్ ఓనర్స్‌తో కలిసి శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. బిల్డర్ హరినాథ్‌రావుకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు టి.జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. కేఎస్ఆర్ టుగెథర్‌మెంట్స్ అపార్ట్‌మెంట్‌కు చెందిన బిల్డర్ తిప్పరాజు హరినాథ్‌రావు ఫ్లాట్ యాజమానులను మోసం చేశాడని, మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. అపార్ట్‌మెంట్ నిర్మాణం పూర్తయిన తరువాత మంజీరా కనెక్షన్ ఇప్పించలేదని, అసోసియేషన్ సొంత డబ్బులతో మంజీరా కనెక్షన్‌ను తీసుకున్నట్లు తెలిపారు. బిల్డర్ మాకు హ్యాండ్ ఓవర్ చేసి సంవత్సరం గడుస్తుందని, అప్పటినుంచి సొసైటీ ఏర్పాటు చేసుకున్నామన్నారు. అపార్ట్‌మెంట్‌కు 2 సంవత్సరాల మెయింటెనెన్స్ ముందుగానే అడ్వాన్స్‌గా చెల్లించగా..రూ. 3 కోట్లు బిల్డర్ వద్ద ఉన్నట్లు తెలిపారు. అందులో అపార్ట్‌మెంట్‌కు కొంత డబ్బు ఖర్చు చేయగా ఇంకా రూ. 1.5 కోట్ల నుంచి 2 కోట్ల వరకు అతడి వద్దే ఉన్నాయని, వాటి గురించి అడిగితే ఇప్పుడిస్తా అప్పుడిస్తా అని కాలయాపన చేస్తున్నాడన్నారు. 31,340 స్క్వేర్ మీటర్ రెసిడెన్షియల్‌కు సంబంధించిన పార్కింగ్ స్థలంలో కేవలం 172 పార్కింగ్ మాత్రమే ఉండగా.. బిల్డర్ వాటి స్థానంలో 340 నుంచి 360 పార్కింగ్ స్థలాలుగా మార్చి ఒక్కో ఫ్లాట్ యాజమాని నుంచి రూ. 8 లక్షలను అక్రమంగా వసూలు చేశారన్నారు. బిల్డర్ క్రియేట్ చేసిన ప్రతి డాక్యుమెంట్‌లో అన్ని తప్పులతో కూడిన డివియేషన్స్ ఉన్నాయని ఆరోపించారు. బిల్డర్ మాపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి మాకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. మియాపూర్ ఇన్‌స్పెక్టర్‌కు, ఎస్సైలకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు సెక్రటరీ రాజాతో పాటు సభ్యులు, ఫ్లాట్ యాజమానులు ఉన్నారు.

డ్రగ్స్ విక్రయిస్తున్న నైజీరియన్ అరెస్ట్

సిటీబ్యూరో, జూన్ 1 (నమస్తే తెలంగాణ): టెలిగ్రామ్ వంటి ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా నగరంలో డ్రగ్స్ విక్రయిస్తున్న నైజీరియన్ దేశస్తుడిని హెచ్-న్యూ పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు సీసీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హెచ్-న్యూ, టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మీ పెరుమాల్ కేసు వివరాలను వెల్లడించారు. నైజీరియన్ దేశానికి చెందిన ఒకారొ కాస్మో రామ్సె అలియాస్ అండె కేమ్ బిజినెస్ వీసాపై 2014లో భారత్‌కు వచ్చి, నగరంలో స్థిరపడ్డాడు. షేక్‌పేటలో నివాసముంటూ బట్టలను స్వదేశానికి ఎగుమతి చేసే వ్యాపార నిమిత్తం తరచూ తమిళనాడులోని తిరుప్పూర్ వెళ్లేవాడు. ఈ క్రమంలో స్వదేశానికి చెందిన అబ్రహం జాకబ్‌తో పరిచయం ఏర్పడి డ్రగ్స్ విక్రయించడం మొదలు పెట్టాడు. డ్రగ్స్ విక్రయిస్తూ 2016లో అబ్రహం జాకబ్‌తో పాటు ఒకారో కాస్మో రామ్సెను గోల్కొండ పోలీసులు అరెస్టు చేశారు. జైలు నుంచి విడుదలైన తరువాత కూడా కాస్మో రామ్సె తన ప్రవర్తన మార్చుకోలేదు. బెంగళూరుకు చెందిన మరో నైజీరియన్ ఒబాసి వద్ద నుంచి కొకైన్‌ను కొనుగోలు చేసి, నగరంలో విక్రయిస్తున్నాడు. ఈ క్రమంలో 2018లో మరోసారి గోల్కొండ ఎక్సైజ్ పోలీసులకు సైతం కొకైన్ విక్రయిస్తూ పట్టుబడి జైలుకెళ్లాడు. జైలు నుంచి విడుదలైన అనంతరం మళ్లీ డ్రగ్స్ విక్రయిస్తున్నాడు. అయితే తరచూ పోలీసులకు పట్టుబడుతుండటంతో పంథా మార్చుకున్న నిందితుడు టెలిగ్రామ్ వంటి యాప్‌ల ద్వారా అవసరమున్న వారికి కొకైన్ సరఫరా చేస్తున్నాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న హెచ్-న్యూ పోలీసులు నిందితుడి నివాసంపై దాడి చేసి పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి రూ.6.70లక్షల విలువ చేసే 16 గ్రాముల కొకైన్, సెల్‌ఫోన్, కారు, రూ.20వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సమావేశంలో హెచ్-న్యూ ఇన్‌స్పెక్టర్లు కె.శ్రీనివాస్, జీఎస్.డేనియల్, ఎస్ఐ వెంకటరాములు, ఫిల్మ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ ఎం.శ్రీనివాసులు పాల్గొన్నారు.

రైల్వే ట్రాక్ దాటుతుండగా..

మారేడ్‌పల్లి, జూన్ 1: రైల్వే ట్రాక్ దాటుతుండగా ఓ వ్యక్తిని రైలు ఢీ కొట్టింది. దీంతో తీవ్ర గాయాలపాలై, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. విజయనగర్ ప్రాంతానికి చెందిన కడమంచి దయానంద్ (48) తన పని ముగించుకొని ఇంటికి వచ్చే సమయంలో రైల్వే పట్టాలు దాటుతుండగా రైలు ఢీ కొట్టడంతో తలకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బీటెక్ విద్యార్థి అరెస్ట్..

సిటీబ్యూరో, జూన్ 1 (నమస్తే తెలంగాణ): డ్రగ్స్ విక్రయిస్తున్న బీటెక్ విద్యార్థిని హెచ్-న్యూ పోలీసులు అరెస్టు చేశారు. శనివారం బషీర్‌బాగ్‌లోని సీసీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హెచ్-న్యూ డీసీపీ రశ్మీపెరుమాల్ కేసు వివరాలు వెల్లడించారు. యాదాద్రి జిల్లా, భువనగిరి ప్రాంతానికి చెందిన వి.లక్ష్మీపతి అలియాస్ లక్కీ(28) బీటెక్ విద్యార్థి. గంజాయికి అలవాటుపడిన లక్ష్మీపతి చదువును మధ్యలోనే ఆపేశాడు. తరువాత తన అలవాటునే ప్రవృత్తిగా మార్చుకుని గంజాయి వ్యాపారం మొదలుపెట్టాడు. తరచూ అరకు వెళ్లి గంజాయి కొనుగోలు చేసి విక్రయించేవాడు. కొద్ది రోజులకు గోవా, కాజువల్ వంటి ప్రదేశాలకు వెళ్లి సోషల్ పార్టీస్‌కు హాజరయ్యాడు. ఈ క్రమంలో వివిధ రకాల మాదక ద్రవ్యాల గురించి తెలుసుకుని, వాటిని విక్రయిస్తే మరింత డబ్బు సంపాదించవచ్చని నిర్ణయించుకున్నాడు. అయితే గోవా, ముంబాయి తదితర ప్రాంతాల నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసి విక్రయిస్తున్నాడు. ఈ క్రమంలో నిందితుడు ముంబాయి నుంచి లాజిస్టిక్ కొరియర్ ద్వారా ఎల్ఎస్‌డీ బ్లాట్స్‌ను కొనుగోలు చేశాడు. పోలీసుల నిఘా నుంచి తప్పించుకునేందుకు ముందుగానే అవసరమున్న వినియోగదారులను స్నాప్ చాట్ ద్వారా సంప్రదించి కొరియర్ పార్సిల్ ద్వారా వచ్చిన డ్రగ్స్‌ను విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న హెచ్-న్యూ పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. అతడి నుంచి రూ.11.50 లక్షల విలువ చేసే 43 ఎల్ఎస్‌డీ బ్లాట్స్, కారు, సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఆర్థిక నేరానికి పాల్పడిన ఇద్దరు అరెస్టు

సిటీబ్యూరో, జూన్ 1 (నమస్తే తెలంగాణ): పనిచేస్తున్న సంస్థకే కన్నం వేసిన ఇద్దరు ఉద్యోగులను సైబరాబాద్ ఆర్థిక నేర విభాగం పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. నగరంలోని ఇస్తారా పార్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నిర్వహిస్తున్న ఫుడ్ కోర్టులో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఉద్యోగులు కంపెనీ అకౌంట్‌కు రావాల్సిన నిధులను తమ సొంత ఖాతాలకు బదిలీ చేసుకున్నారని, దీంతో కంపెనీకి సుమారు రూ.4.15 కోట్లు నష్టం వాటిల్లిందని కంపెనీ నిర్వాహకుడు మహ్మద్ ఇర్షద్ హుస్సేన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. యాసిరెడ్డి అనిల్ కుమార్(41) చెంగిచెర్లలోని ఫుడ్ కోర్టులో , అలాగే మందాల రాజ్ కుమార్ సికింద్రాబాద్‌లోని ఫుడ్‌కోర్టులో ఫ్లోర్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. వినియోగదారులు చెల్లింపులను క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి చెల్లిస్తుంటారు. ఈ విషయాన్ని గుర్తించిన ఇద్దరు కంపెనీ పేరుతో రూపొందించిన క్యూఆర్ కోడ్‌ను కాకుండా తమ సొంత అకౌంట్‌కు చెందిన క్యూఆర్ కోడ్‌ను ఫుడ్ కోర్టుల్లో ఉంచి చెల్లింపులు తీసుకున్నారు. పోలీసులు వారిద్దరిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

పోలీసులు అరెస్టు చేసిన వాహన దొంగలు

పార్కింగ్ చేసిన వాహనాలే టార్గెట్

మాస్టర్ కీ సాయంతో దొంగతనం

పోలీసుల అదుపులో నిందితులు

ఖైరతాబాద్, జూన్ 1 : పార్కింగ్ చేసిన వాహనాలే వారి టార్గెట్. ఎవరైనా బైకు, స్కూటర్లు పార్కింగ్ చేస్తే మాస్టర్ కీ ద్వారా దాని కొట్టేయడంలో వారిది అందవేసిన చేయి. వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో 19 వాహనాలకు పైగా దొంగతనం చేశారు. సైఫాబాద్ పోలీసుల కథనం ప్రకారం.. రాజేంద్రనగర్ చింతల్‌మెట్‌కు చెందిన అక్బర్ మీర్జా (54), నాంపల్లికి చెందిన అబ్దుల్ సలీం ఖాన్ అలియాస్ సలీం (55), బహదూర్‌పురా ఎంఎం ఖయ్యూమ్‌కు చెందిన మీర్ వాసి హైదర్ మూసావి (34), మాసబ్‌ట్యాంక్ శ్యామ్‌నగర్‌కు చెందిన రాజు (38) ముఠాగా ఏర్పడ్డారు. జనావాస ప్రాంతాల్లో, వివిధ కూడళ్లు, కార్యాలయాల ముందు పార్కింగ్ చేసిన వాహనాలను గుర్తిస్తారు. దాని యజమాని లేక పోవడాన్ని గమనించి తమ వద్ద ఉన్నర మాస్టర్ కీ సాయంతో స్టార్ట్ చేసి దొంగతనం చేసి తీసుకెళ్తారు. ఇప్పటి వరకు పలు పోలీసు స్టేషన్ల పరిధిలో 19 వాహనాలను దొంగిలించారు. వీరిలో అబ్దుల్ సలీం ఖాన్‌పై పీడీ యాక్ట్ నమోదై ఉంది. బాధితుల ఫిర్యాదు మేరకు ఏసీపీ సంజయ్‌కుమార్ నేతృత్వంలో సైఫాబాద్ డీఐ నరేశ్, ఎస్సై నిరంజన్‌ల బృందం నిందితులను అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. వారి వద్ద నుంచి సుమారు 19 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

అక్రమంగా వెండి ఆభరణాల తరలింపు

మారేడ్‌పల్లి, జూన్ 1: రైలులో అక్రమంగా వెండి ఆభరణాలను తరలిస్తున్న ఓ వ్యక్తిని సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 8,83,960 విలువ చేసే 9.02 కిలోల వెండి ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రైల్వే డీఎస్పీ ఎస్.ఎన్ జావేద్, రైల్వే ఇన్‌స్పెక్టర్ బి.ప్రవీణ్ కుమార్ కథనం ప్రకారం... ఆంధ్రప్రదేశ్, పల్నాడు జిల్లాకు చెందిన శ్రీరాం నవీన్ కుమార్ (32) వెండి వ్యాపారి. అయితే శనివారం సికింద్రాబాద్ నుంచి చిలకలూరిపేటకు పల్నాడు ఎక్స్‌ప్రెస్ రైలుల్లో ఎలాంటి పత్రాలు లేని వెండి ఆభరణాలను తీసుకొని వెళ్తున్నాడు. కాగా రైల్వే స్టేషన్‌లోని ప్లాట్ ఫామ్ నంబర్ 3లో రైల్వే సిబ్బంది తనిఖీల్లో భాగంగా శ్రీరాం నవీన్ కుమార్ బ్యాగ్‌ను తనిఖీ చేశారు. అందులో వెండి ఆభరణాలు కనిపించడంతో వాటికి సంబంధించిన పత్రాలను చూపించాలని రైల్వే పోలీసులు అడిగారు. ఎలాంటి పత్రాలు చూపించకపోవడంతో అతన్ని అదుపులోకి తీసుకొని వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్న వెండి ఆభరణాలను రాష్ట్ర ఆదాయపు పన్ను శాఖ అధికారులకు అప్పగించారు.

రోడ్డు ప్రమాదంలో హోంగార్డు మృతి

సుల్తాన్‌బజార్, జూన్ 1: విధులకు వెళ్తున్న హోంగార్డు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. ఉప్పల్ హిల్స్ కురుమ కాలనీలో నివసిస్తున్న మొగుళ్ల లింగయ్య(48) సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం ద్విచక్ర వాహనంపై డ్యూటీకి వెళ్తుండగా రామంతాపూర్ ప్రగతి నగర్ కమాన్ ప్రధాన రహదారిలో బోర్‌వెల్ వాహనం ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడ్ని ఉప్పల్‌లోని ప్రైవేట్ దవాఖానకు తరలించగా అక్కడ మృతి చెందినట్లు తెలిపారు. కాగా శనివారం గాంధీ దవాఖానలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు మృతదేహాన్ని అందజేశారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. సుల్తాన్‌బజార్ సీఐ శ్రీనివాసాచారి, సహచరులు.. లింగయ్య కుమారుడు మనోహర్‌కు రూ.10వేలు అందజేశారు.

రోడ్డు దాటుతున్న మహిళ ..

బడంగ్‌పేట, జూన్ 1: రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందింది. ఈ ఘటన మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ కాశీ విశ్వనాథ్ కథనం ప్రకారం... మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్, లెనిన్ నగర్ ఆగ్యకళానగర్‌కు చెందిన బాలమణి(65) రోడ్డు దాటుతున్న క్రమంలో అతి వేగంగా వచ్చిన ప్రైవేట్ బస్సు ఆమెను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. డ్రైవర్ అజాగ్రత్త వల్లే ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టిప్పర్ టైర్ల కింద నలిగి కూలీ..

మేడ్చల్, జూన్ 1 : టిప్పర్ టైర్ల కింద నలిగి కూలీ మృతి చెందిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రావల్‌కోల్‌లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... సిద్దిపేట జిల్లా ములుగు మండలం బస్వాపూర్‌కు చెందిన బాలెంకి వెంకటయ్య మేడ్చల్ మండలం రావల్‌కోల్ శివారులో ఉన్న ర్యాంక్ సిలికాన్ ఇండస్ట్రీస్‌లో పని చేస్తున్నాడు. శనివారం మధ్యాహ్నం సమయంలో పని ముగించుకొని, అక్కడే ఆగి ఉన్న టిప్పర్ కింద కూర్చున్నాడు. డ్రైవర్ గమనించకుండా లారీని తీయడంతో టైర్ల కింద వెంకటయ్య నలిగి, అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

17 మంది ఉద్యోగుల పదవీ విరమణ

సిటీబ్యూరో, జూన్ 1 (నమస్తే తెలంగాణ) : జలమండలి పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 17 మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, ఓ అండ్ ఎం డివిజన్ -2 జీఎం ఎండీ ఖాదర్ మొహీఉద్దీన్ సహా పలు స్థాయిల్లో పనిచేసే ఉద్యోగులు రిటైర్మెంట్ అయ్యారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు శనివారం ఖైరతాబాద్ సంస్థ ప్రధాన కార్యాలయంలో ఎండీ సుదర్శన్‌రెడ్డి వారిని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్‌కుమార్, ప్రాజెక్టు డైరెక్టర్ రఘు, సీజీఎం మహ్మద్ అబ్దుల్ ఖాదర్, వినోద్ భార్గవ, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పాక్షికంగా కూలిన నిర్మాణంలో ఉన్న భవనం

మణికొండ, జూన్ 1: మణికొండ మున్సిపాలిటీలో నిర్మాణంలో ఉన్న భవనం పాక్షికంగా కూలిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ టౌన్‌షిప్ రోడ్ నంబరు 13లో ఆర్ఆర్ టవర్స్ పేరిట నిర్మిస్తున్న భవనంలో అదనపు అంతస్తుల నిర్మాణాలు జరుగుతుండగా ఇటీవల స్లాబు పనులను పూర్తిచేశారు. కాగా శనివారం మధ్యాహ్నం ఒక్కసారిగా భవనంలోని స్లాబు కూలిపడుతుండటాన్ని అక్కడే ఉన్న సెక్యూరిటీ చూసి పరుగులు తీశారు. భారీ శబ్దం రావడంతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. నిర్మాణంలో ఉన్న భవనం ఓ వైపు పాక్షికంగా కూలింది. ఆ సమయంలో అక్కడ కూలీలెవ్వరూ లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం చోటుచేసుకోలేదు. ఎలాంటి నాణ్యతాప్రమాణాలు పాటించకపోవడంతోనే భవనం పాక్షికంగా కూలి ఉండొచ్చని స్థానికులు ఆరోపించారు. విషయం తెలుసుకున్న మున్సిపాలిటీ యంత్రాంగం ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ASTROLOGY
★మావద్ద నవరత్నాలు, పచ్చ, నీలం, పగడం, పుష్యరాగం, ముత్యం, కెంపు మొ॥ జాతిరత్నాలు లభించును. సంప్ర: SLNJ, షాపు నెంబర్: 3-4-444/1, జనరల్ బజార్, Venu Anumala. Ph: 9032701999. NT-334210

PEST CONTROL
★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-334214

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-334110

PACKERS & MOVERS
★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334207

GOLD FINANCE
★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-328144

GOLD RELEASE
★మీ బంగారం ముత్తూట్, మణప్పురం మరియు ఏ ఇతర బ్యాంకుల్లో తాకట్టు ఉన్నా, విడిపించి కొనబడును. 100% గ్యారంటీ. Ph: 9010025779. NT-327656

EDUCATION
★ర